అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు


ఇంటి నమూనా నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

ఉప్పునుంతల: అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. బుధవారం మండల కాంప్లెక్స్ ఆవరణలో ఇందిరమ్మ ఇంటి నమూనా నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామన్నారు. మొబైల్ యాప్ ద్వారా వివరాలు సేకరిస్తామన్నారు. ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో విజయ డెయిరీ ఎండీ చంద్రశేఖర్‌రెడ్డి, హౌసింగ్ డీఈఈ ఆనంద్‌రెడ్డి, ఏఈఈ రాజవర్ధన్‌రెడ్డి, నాయకులు అనంతరెడ్డి, నర్సింహ్మారెడ్డి, అనంతప్రతాప్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, రఘుపతిరెడ్డి, జంగిరెడ్డి, లక్ష్మయ్య, శ్రీనివాసులు, శేఖర్‌గౌడ్, ప్రశాంత్ రెడ్డి, తిర్పతయ్యగౌడ్, భాస్కర్ పాల్గొన్నారు.

తాగునీటి బోరు డ్రిల్లింగ్

మన్ననూర్: స్థానిక గిరిజన ఉన్నత పాఠశాల ఆవరణలో బోరు డ్రిల్లింగ్‌ను ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ప్రారంభించారు. కొంత కాలంగా పాఠశాల ఆవరణలో తాగునీటి సౌకర్యం లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని బోరు డ్రిల్లింగ్ చేయించినట్లు పేర్కొన్నారు. ఎంపీ రహీం, శ్రీనివాసులు, బుచ్చయ్య, వెంకటేశ్వర్లు, హన్మంత్‌రెడ్డి, శివాజీ, రాజారాం, బాలస్వామి, తదితరులు ఉన్నారు.

క్లుప్తంగా

మహిళలు ఆర్థికంగా ఎదగాలి



తెలకపల్లి: బ్యాంక్ రుణాలతో మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఏపీఎం నిరంజన్ అన్నారు. బుధవారం మండలంలోని నడిగడ్డలో గ్రామసంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎం మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలు పొదుపును సక్రమంగా నిర్వహించుకోవాలని సూచించారు. రుణాలను సక్రమంగా చెల్లించాలన్నారు. 25 స్వయం సహాయక సంఘాలకు గాను 13 సంఘాల మహిళలు హాజరయ్యారు. కార్యక్రమంలో బీవమ్మ, సుగుణమ్మ, శ్రీనిధి మేనేజర్ నాగరాజు, సీసీ సుజాత, వీఓఏ రజిత, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం



కొల్లాపూర్: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విధుల్లో చేరిన నూతన ఉపాధ్యాయులను బుధవారం పీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘం నాయకులు సత్కరించారు. పట్టణంలోని ఆర్‌ఐడీ పాఠశాలలో నూతన ఉపాధ్యాయులతో పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు రాంచందర్‌రావు, ప్రధాన కార్యదర్శి సురేందర్‌రెడ్డి, గౌరవ అధ్యక్షుడు బిచ్చనాయక్‌లు సమావేశం ఏర్పాటు చేశారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయాలని కోరారు. నాయకులు శ్రీకాంత్, శోభారాణి, కురుమయ్య, ఈశ్వరయ్య, రాంచందర్, పొట్లపల్లి నాగరాజు తదితరులు ఉన్నారు.

రూ.20వేలు వితరణ



వెల్దండ: శివునిగుట్టలోని పురాతన దేవాలయాల అభివృద్ధికి బుధవారం పిల్లి దేవేందర్ ముదిరాజ్ రూ.20వేల ఆర్థికసాయం అందజేశారు. దాతలు ముందుకు వచ్చి ఆర్థికంగా సహకరించాలని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కోరారు. శివునిగుట్టపై విద్యుత్ సౌకర్యం, భక్తులకు స్నానాలగదులు, మినీవాటర్ ట్యాంక్ నిర్మిస్తునట్లు పేర్కొన్నారు. వెంకటేష్, భక్తబృందం సభ్యులు ఉన్నారు.

27 నుంచి బ్యాంక్ సేవలు నిలిపివేత

తెలకపల్లి: ఈ నెల 27 నుంచి ఏపీజీవీబీ సేవలకు అంతరాయం ఏర్పడుతుందని బ్యాంక్ మేనేజర్ ఓబులేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 27 నుంచి ఈ నెల 31వ తేదీ వరకు ఐదు రోజులపాటు బ్యాంకు సేవలు, లావాదేవీలు నిలిచిపోతాయని పేర్కొన్నారు. ఏపీజీవీబీ తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్‌గా మారుతోందని తెలిపారు. ఖాతాదారులు సహకరించాలని కోరారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



దోమలపెంట: భూగర్భజల విద్యుత్ కేంద్రంలో క్రిస్టియన్ ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో బుధవారం సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా కేంద్రం సీఈ రామ సుబ్బారెడ్డి, ఎస్ఈ(ఓఅండ్ఎం)ఆదినారాయణ, ఎస్ఈ(సివిల్)రవీంద్రకుమార్, డీఈ సంపంగి శ్రీనివాసులు హాజరయ్యారు. అనంతరం కేక్ కట్ చేసి క్యాలెండర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఇంజినీర్లు, ఉద్యోగులు, ఆర్టీజియన్లు పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ సభ్యత్వ నమోదు

కల్వకుర్తిరూరల్: వివిధ గురుకులాల పాఠశాలలో బుధవారం టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా శ్రీధర్‌శర్మ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకుల పాఠశాల ఉపాధ్యాయుల శ్రమను ప్రభుత్వం గుర్తించడం లేదన్నారు. ఉపాధ్యాయులకు సామాజిక, ఆర్థిక భద్రత లేదని పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. హెల్త్ కార్డులు, మెడికల్ రీయింబర్స్‌మెంట్ సౌకర్యాన్ని కల్పించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు చిన్నయ్య, రామేశ్వరయ్య, నెహ్రూప్రసాద్, మల్లేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

దైవచింతనతో ప్రశాంతత


శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తిరూరల్: దైవచింతనతో ప్రశాంతత కలుగుతుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న మాతా పోచమ్మ దేవాలయ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రతి ఒక్కరు భక్తిభావం అలవర్చుకోవాలన్నారు. అన్ని మతాలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందన్నారు. సంస్కృతి సంప్రదాయాలను మరిచిపోవద్దన్నారు. ఎమ్మెల్యేతో పాటు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ బాలాజీ సింగ్‌లను ఆలయ కమిటీ నిర్వాహకులు సన్మానించారు. మాజీ సర్పంచ్ ఆనంద్‌కుమార్, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జూలూరీ రమేష్‌బాబు, వెల్దండ పీఏసీఎస్ వైస్ చైర్మన్ సంజీవ్ యాదవ్, నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, మిర్యాల శ్రీనివాస్‌రెడ్డి, చంద్రకాంత్‌రెడ్డి, రామస్వామి, కౌన్సిలర్లు శ్రీధర్‌రెడ్డి, శ్రీను, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

త్వరలోనే పెండింగ్ బిల్లుల చెల్లింపు



ఉప్పునుంతల: రాష్ట్రంలో పాడి రైతులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న పాల బిల్లులను త్వరలోనే చెల్లించనునట్లు విజయ డెయిరీ ఎండీ కట్టా చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన స్వగ్రామం ఉప్పునుంతలకు వచ్చిన సందర్భంగా నాయకులు, గ్రామస్తులు చంద్రశేఖర్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రైతులకు నెలన్నరకు సంబంధించిన పాల బిల్లులు రూ. 90 కోట్లు బకాయిలు చెల్లించాల్సి ఉందని తెలిపారు. అందులో ప్రభుత్వం రూ. 50 కోట్లు ఇచ్చేందుకు అంగీకరించిందని వివరించారు. కార్యక్రమంలో నాయకులు నరేందర్‌రెడ్డి, అనంతరెడ్డి, గోపాల్‌రెడ్డి, చంద్రారెడ్డి, షణ్ముకారెడ్డి, భూపిరెడ్డి, ధర్మారెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, సరిత తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సీఎం కప్ క్రీడలు



తాడూరు: మండల కేంద్రంలోని క్రీడా మైదానంలో సీఎం కప్ క్రీడలు కొనసాగుతున్నాయి. బుధవారం ఆయ గ్రామాల నుంచి పాల్గొన్న క్రీడాజట్లకు తహసీల్దారు కిరణ్మయి, ఎంపీడీఓ బ్రహ్మాచారి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

లింగాల: మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలురు గురుకుల పాఠశాల, కళాశాల ఆవరణలో బుధవారం నిర్వహించిన సీఎం కప్ మండల స్థాయి క్రీడలు ప్రశాంతంగా కొనసాగాయి. ఎంపీడీఓ ఆంజనేయులు క్రీడలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీఓ చంద్రశేఖర్, ఆయా పాఠశాలల పీడీలు, పీఈటీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నేడు సీఎం కప్ పోటీలు

తెలకపల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ఆవరణలో గురువారం ఉదయం 9 గంటలకు మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహిస్తునట్లు బుధవారం ఎంపీడీఓ శ్రీనివాసులు ఓ ప్రకటనలో తెలిపారు. అండర్ 14, 17 విభాగాల్లో బాలబాలికలు హాజరుకావాలని కోరారు.

భక్తిశ్రద్ధలతో ఇరుముడి



చారకొండ: మండల కేంద్రంలో ఆంజనేయస్వామి మాలదారులు ఇరుముడి మహోత్సవం బుధవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. 41 రోజుల పాటు నియమ, నిష్టలతో దీక్ష చేసి గురుస్వాముల ఆధ్వర్యంలో 12 మంది స్వాములు ఇరుముడి కట్టుకొని మద్దిమడుగు దర్శనానికి బయలుదేరి వెళ్లారు. ఆరుగురు స్వాములు పాదయాత్రగా వెళ్లారు. గ్రామానికి చెందిన కేశమోని నిరూప మధుగౌడ్ అన్నదానం చేశారు. స్వాములు శివ, దేవేందర్, కొండల్, అంజి,రవి, రమేష్, కృష్ణ, జీవన్, బాలకోటి, నాగేష్ తదితరులు ఉన్నారు.

అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలి



పెద్దకొత్తపల్లి: అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని షీటీం ఇన్‌చార్జ్ విజయలక్ష్మి కోరారు. బుధవారం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో సోషల్ మీడియాపై బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆన్‌లైన్‌లో కొత్తవారితో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగాం, వాట్సాప్ ద్వారా అపరిచిత వ్యక్తులు మోసాలకు పాల్పడుతున్నారని వివరించారు. మొబైల్‌లు వాడకం వలన వచ్చే లాభనష్టాలు తెలిపారు. మహిళలు, బాలికలు వేధింపులకు గురైై షీటీంను సంప్రదించాలని కోరారు. ఏదైన సమస్య ఎదురైతే 100 లేదా సెల్: 8712657676 నంబర్‌కు ఫోన్ చేసి తెలపాలన్నారు. భరోసా కేంద్రం కోఆర్డినేటర్ శ్రీలత పోక్సో చట్టంపై, భరోసా కేంద్రం సేవలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో షీటీం బృందం వెంకటయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

అర్హులను గుర్తించేందుకు సర్వే

చారకొండ: ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇళ్లకోసం అర్హులను గుర్తించేందుకు సర్వే చేపట్టినట్లు ఎంపీడీఓ ఇసాక్ హుస్సేన్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని మర్రిపల్లి, రామచంద్రాపురం, శాంతిగూడెం గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు దరఖాస్తుదారుల ఇంటింటికి వెళ్లి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మొబైల్ యాప్‌లో వివరాలను నమోదు చేశారు. ఆయా గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు యాప్‌లో వివరాల నమోదు ప్రక్రియను ఎంపీడీఓ పరిశీలించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులు 7284 ఉన్నాయని ఈ నెల 30 వరకు సర్వే పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేష్, పంచాయతీ కార్యదర్శులు గణేష్, రవిశంకర్, పవన్, మాజీ సర్పంచ్ నరేష్ నాయక్, తదితరులు ఉన్నారు.

అక్రమ కట్టడాలు కూల్చివేత

దోమలపెంట: బస్టాండ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రక్షిత్ హోటల్‌ను, శ్రీశైలం ప్రధాన రహదారిలో ఉన్న ఆక్షిత్ హోటల్‌ను బుధవారం గ్రామ పంచాయతీ ఇన్‌చార్జ్ కార్యదర్శి భీముడు పర్యవేక్షణలో కూల్చివేశారు. రెండు నెలల కిందట ఆయా హోటళ్ల యజమానులకు నోటీసులు ఇచ్చినట్లు అధికారులు తెలిపారు. మిగిలిన అక్రమ కట్టడాలను త్వరలో కూల్చివేస్తామని కార్యదర్శి పేర్కొన్నారు. ఈగలపెంట ఎస్ఐ వీరమల్లు, ఏఎస్ఐ బాలునాయక్, పోలీస్‌సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

అంగన్‌వాడీల హక్కుల కోసం పోరాడుతాం

కొల్లాపూర్: అంగన్‌వాడీ వర్కర్ల హక్కుల కోసం పోరాడుతామని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్ వెల్లడించారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం ఐసీడీఎస్ సీడీపీఓ వెంకటరమణకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అంగన్‌వాడీ వర్కర్ల వేతనాలను పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సమాన పనికి సమాన వేతనం కల్పించాలన్నారు. బీఎల్‌ఓలకు పెండింగ్‌లో ఉన్న డబ్బులు చెల్లించాలన్నారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ జయలలిత, ఉసేనమ్మ, శోభ, శ్యామల, ధర్మావతి ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం



చారకొండ: సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం అని నాగర్‌కర్నూల్ డీసీసీ ఉపాధ్యక్షుడు నకినమోని వెంకటయ్య యాదవ్ అన్నారు. మండలంలోని జూపల్లి గ్రామానికి చెందిన చింతకుట్ల లక్ష్మమ్మ రూ.40 వేలు, కదారి స్వాతి రూ.27 వేలు, చింతకుంట్ల శ్రీశైలంకు రూ. 60 వేలు మంజూరయ్యాయి. ఈ మేరకు లబ్ధిదారులకు బుధవారం గ్రామంలో చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ఏఎంసీ డైరెక్టర్ ముస్తాఫా, రామచంద్రి తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

కొల్లాపూర్: పట్టణంలోని చుక్కాయిపల్లి కాలనీలో అనారోగ్యంతో మృతిచెందిన వీరపోగుల మైసమ్మ మృతిచెందింది. బుధవారం బాధిత కుటుంబానికి ప్రజావికాస్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు కలమంద శేఖర్, కౌన్సిలర్ పసుపుల కృష్ణలు 50 కేజీల బియ్యం రూ.3 వేల నగదు అందజేశారు. కార్యక్రమంలో కేతేపాగ మధు, కురుమయ్య, పసుపుల మధు తదితరులు ఉన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

బల్మూర్: మండలంలోని బానాల గ్రామం నుంచి అక్రమంగా ఆటోలో తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని బుధవారం పోలీసులు పట్టుకున్నారు. లింగాల గ్రామానికి హరీష్, గణేష్‌లు రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నట్లు అందుకున్న సమాచారం మేరకు వాహనాలను పట్టుకున్నట్లు ఎస్ఐ రమాదేవి తెలిపారు. ఘటనపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ హేమ్లానాయక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తునట్లు ఎస్ఐ తెలిపారు.

గిరిజన నాయకుడు శ్రీరాంకు నివాళి

లింగాల: నల్లమల ప్రాంత ప్రజలకు సుదీర్ఘ సేవలు అందించిన లింగాల ప్రాంత వాసి గిరిజన నాయకులు దివంగత కె.శ్రీరాం(సర్రాం) సేవలు అమోఘమని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సతీమణి సీబీఎం ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ అనురాధ కొనియాడారు. మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో బుధవారం ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భగా నిర్వహించిన 29వ సంస్మరణ సభలో ఆమె పాల్గొన్నారు. కె. రాజునాయక్, రాంజీనాయక్, సింగిల్ విండో మాజీ చైర్మన్ కొండల్‌రావు, ఎన్. శ్రీనివాసులు, లక్ష్మణ్‌నాయక్, కిషన్‌నాయక్, బాలాజీనాయక్ నాయకులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన



తాడూరు: మండల కేంద్రంతో పాటు మేడిపూర్, ఇంద్రకల్ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని బుధవారం కాంప్లెక్స్ హెచ్ఎం అనిల్‌రెడ్డి, ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డిలు పరిశీలించారు. నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులకు అందించాలని సూచించారు. తాజా కూరగాయలను వాడాలని కోరారు. వంట నిర్వాహకులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

అందుబాటులో వరి విత్తనాలు

కోడేరు: మండల కేంద్రంలోని సింగిల్ విండో ఆధ్వర్యంలో రైతులకు వరి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని సింగిల్ విండో చైర్మన్ చిన్నారెడ్డి, సీఈఓ ప్రకాష్‌రెడ్డి తెలిపారు. రైతులు పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకురావాలని కోరారు.

చదువుతోనే ఉజ్వల భవిష్యత్


భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి

బిజినేపల్లి: చదువుతోనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి అన్నారు. మండలంలోని కారుకొండలో హెచ్‌సీఎల్ కంపెనీ వారు నిర్మించే పాఠశాల నిర్మాణానికి బుధవారం ఎమ్మెల్యే భూమి చేశారు. అంతకుముందు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో హెచ్‌సీఎల్ కంపెనీ నిర్వాహకుడు సుబ్రమణ్యం, నాయకులు కత్తె ఈశ్వర్, బాలరాజు, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

భగవద్గీత పఠనంతో మంచి నడవడిక


భగవద్గీత పుస్తకాలతో ఆలయ కమిటీ సభ్యులు

మన్ననూర్: భగవద్గీత పఠనంతో మంచి నడవడికతో మెలుగుతామని అయ్యప్ప సేవాసమితి జిల్లా అధ్యక్షుడు సంబు వెంకటరమణ పేర్కొన్నారు. బుధవారం గీతా జయంతి సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరు భగవద్గీత చదవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా స్థానిక వేణుగోపాల స్వామి ఆలయం ఆవరణలో గీతా జయంతిని నిర్వహించారు. అచ్చంపేటలోని అంబగుడి దేవాలయ కమిటీ వారు అందజేసిన భగవద్గీత పుస్తకాలను గ్రామస్తులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు పులిజాల శేఖర్, బాలకృష్ణ, మాడ్గుల నర్సింహ్మా, సురేష్, చంద్రమౌళి, జగతయ్య, రాము, రుక్మిణి మహిళా సంఘం సభ్యులు దీపిక, జయమ్మ, సరస్వతి, నారమ్మ పాల్గొన్నారు.

సామూహిక గీతాపారాయణం

తెలకపల్లి: మండలంలోని దాసుపల్లిలో శివాంజనేయ దేవాలయంలో బుధవారం సామూహిక గీతా పారాయణం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు.

ఘనంగా గీతా జయంతి ఉత్సవాలు

పెంట్లవెల్లి: మండల కేంద్రంలోని వేంకటేశ్వర స్వామి దేవాలయంలో గీతా జయంతి ఉత్సవాలను బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా తెలుగు భారతి సంస్థ ప్రధాన కార్యదర్శి వేదార్థం మధుసూదన్‌శర్మ హాజరై మాట్లాడారు. నిత్య జీవితంలో మానవుడు ఎదుర్కొనే ఏ సమస్యకైనా భగవద్గీత పరిష్కారం చూపిందన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో సరఫరా చేసిన భగవద్గీత పుస్తకాలను ఆయన భక్తులకు పంపిణీ చేశారు. విద్యార్థులకు కంఠస్థ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం ఆలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతం, సాయంత్రం శ్రీకృష్ణ ఉత్సవ విగ్రహాల ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో కొప్పుల బాలనారాయణ, శ్రీనివాసులు, ప్రవీణ్‌కుమార్, కట్ట సాయిరాం, పిట్టల సత్యం, వేముల చంద్రశేకర్‌లు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ కంటి పరీక్షలు చేసుకోవాలి


కంటి పరీక్షలు చేస్తున్న డిప్యూటీ డీఎంహెచ్ఓ వెంకటదాసు

నాగర్‌కర్నూల్ క్రైం: ప్రతిఒక్కరూ కంటికి సంబంధించి ఆరోగ్య జాగ్రత్తలు పాటిస్తూ, ఎప్పటికప్పుడు పరీక్షలు చేయించుకోవాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ వెంటకదాసు అన్నారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ, జిల్లా అంధత్వ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో జిల్లాకేంద్రంలోని పాత కలెక్టరేట్ భవనంలో బుధవారం నిర్వహించిన ఉచిత కంటి చికిత్స శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతిఒక్కరు ఏడాదికి ఒకసారి తప్పనిసరిగా పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఆప్తాలమిక్ అధికారి కొత్త బాలాజీ వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 68 మంది రోగులకు కంటి పరీక్షలు నిర్వహించగా 31 మందికి క్యాటరాక్ట్ ఆపరేషన్ చేసేందుకు ప్రత్యేక అంబులెన్స్‌లో ఏనుగొండ లయన్ రామిరెడ్డి కంటి ఆస్పత్రికి పంపించారు. ఈ నెల 17న కొల్లాపూర్ ప్రభుత్వ ఆస్పత్రిలో ఉచిత కంటి శిబిరం నిర్వహిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మలేరియా అధికారి శ్రీనివాసులు, డిప్యూటీ పారామెడికల్ అధికారి మధుమోహన్, హెల్త్ ఎడ్యుకేటర్ నర్సింహ, కల్యాణ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వాల్ పోస్టర్ల విడుదల

సాక్షి నెట్‌వర్క్: అచ్చంపేటలో ఈ నెల 14, 15 తేదీల్లో నిర్వహించే సీపీఎం 3వ రాష్ట్ర మహాసభలకు సంబంధించిన పోస్టర్లను ఆయా మండలాల్లో బుధవారం సీపీఎం, సీఐటీయూ నాయకులు విడుదల చేశారు. ముఖ్య అతిథులుగా పొలిట్‌బ్యూరో సభ్యులు బి రాఘవులు, ప్రజావాగ్గేయకారుడు, ఎమ్మెల్సీ గోరెటి వెంకటన్న, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జాన్ వెస్లీ తదితరులు హాజరుకానున్నారు. తెలకపల్లిలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఆర్ శ్రీనివాసులు, చారకొండలో మండల కార్యవదర్శి బండపల్లి బాలస్వామి, అచ్చంపేటలో సీపీఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు, కల్వకుర్తిలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు పెంట్లవెల్లిలో మండల నాయకులు హెచ్ హనుమంతులు పోస్టర్లను ఆవిష్కరించారు.

చలో పాలమూరును విజయవంతం చేద్దాం



నాగర్‌కర్నూల్‌రూరల్: ఎస్సీ వర్గీకరణ కోసం ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన చలో పాలమూరును విజయవంతం చేద్దామని ఆ సంఘం ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జ్ ఉక్కపురం మహేష్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక రవితేజ కళాశాల ఎదుట ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సుప్రీం కోర్టు తీర్పు మేరకు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణ అమలు చేయాలన్నారు. ఈ నెల 17న మాదిగ విద్యార్థుల జిల్లా మహాసభ పాలమూరు యూనివర్సిటీలో నిర్వహిస్తునట్లు ముఖ్య అతిథిగా మందకృష్ణ మాదిగ హాజరవుతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు పరమేష్, సంపత్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయం



అమ్రాబాద్: శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పనిచేయాలని డీఎస్పీ శ్రీనివాస్ కోరారు. బుధవారం అమ్రాబాద్ పోలీస్‌స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎఫ్ఐఆర్ నమోదు, సిబ్బంది హాజరు తదితర రికార్డులను పరిశీలించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సీఐ శంకర్‌నాయక్, ఎస్ఐ రజిత ఉన్నారు.

ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమ్మె



కందనూలు: జిల్లా కేంద్రంలోని సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు పాత కలెక్టరేట్ భవనం ఎదుట బుధవారం నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల జిల్లా అధ్యక్షుడు కె. మురళి మాట్లాడుతూ ఎస్ఎస్ఏ ఉద్యోగులకు రూ. 20 లక్షలతో జీవితబీమా, ఆరోగ్యబీమా రూ. 10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పదవీవిరమణ చేస్తున్న వారికి బెనిఫిట్స్ కింద రూ. 25 లక్షలు ఇవ్వాలని, ప్రభుత్వ నియామకాల్లో వెయిటేజ్ కల్పించాలని కోరారు. ఎస్ఎస్ఏ ఉద్యోగులకు తపస్, పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు మద్దతు తెలిపారు.

జర్నలిస్టుపై దాడి సరికాదు


ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్‌కు వినతిపత్రం అందజేస్తున్న జర్నలిస్టులు

నాగర్‌కర్నూల్ క్రైం: మీడియా ప్రతినిధులపై దాడికి పాల్పడిన సినీనటుడు మోహన్‌బాబుపై చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నాగర్‌కర్నూల్ డివిజన్ అధ్యక్షుడు సందుయాదగిరి కోరారు. ఈమేరకు బుధవారం ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్‌కు వినతిపత్రం అందజేశారు. జర్నలిస్టులపై దాడులకు పాల్పడేవారిపై కఠినంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ డివిజన్ ఉపాధ్యక్షుడు రాంప్రకాష్, కార్యవర్గ సభ్యుడు భరత్, నాయకులు మోహన్, మాధవరెడ్డి, శ్రీను తదితరులు ఉన్నారు.

కల్వకుర్తిరూరల్: మీడియా ప్రతినిధులపై సినీహీరో మోహన్‌బాబు దాడిని ఖండిస్తూ కల్వకుర్తిలో జర్నలిస్టులు నిరసన తెలిపారు. అనంతరం డీఎస్పీ వెంకటేష్‌కు వినతిపత్రం అందించారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి వినతి పత్రం అందజేశారు.

అచ్చంపేట రూరల్: సినీ నటుడు మోహన్‌బాబుపై చర్యలు తీసుకోవాలని కోరుతూ డీఎస్పీ శ్రీనివాసులుకు, ఆర్డీఓ కార్యాలయంలోని ఏఓకు ప్రెస్‌క్లబ్ సభ్యులు వేర్వేరుగా వినతిపత్రం అందజేశారు.

కొల్లాపూర్: సినీనటుడు మోహన్‌బాబు మీడియాపై దాడిచేయడంపై టీయూడబ్ల్యూజే(ఐజేయూ) నాయకులు నిరసన తెలిపారు. సీఐ మహేష్, ఆర్డీఓ భన్సీలాల్‌కు వినతిపత్రాలు అందజేశారు. యూనియన్ నాయకులు మాలే రాజేందర్‌గౌడ్, సురేష్, పుల్లయ్య, నర్సింహ్మా, కర్నె వెంకటస్వామి, వినోద్, రాయుడు, రాజేష్‌గౌడ్, వీరాచారి, చాంద్ పాష, సతీష్‌యాదవ్ తదితరులున్నారు.